ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -341 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 16 మార్చి 2025

# సహకరించండి..



## మరింత అభివృద్ధిచేస్తాం

**45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు**

**పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**

**స్థానికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు**

**జగన్ కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శలు**

**తణుకు,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఇవాళ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారని ఎద్దేవా చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తన జీవితాశయం అని స్పష్టం చేశారు. ప్రజల ఆహార అలవాట్లు మారడంతో వ్యాధులు పెరిగాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2లో...




## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

**కడపలో మహానాడులో మహిళలే కీలకం**

**తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన**

## జాతీయ విద్యావిధానం హిందీని
# బలవంతంగా రుద్దలేదు

**అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు**

**ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి**

**జయకేతనం సభలో పవన్**

**చేసిన వ్యాఖ్యలపై దుమారం**

**సోషల్ మీడియాలో**

**స్పందించిన జనసేనాని**

**ప్రజలను తప్పుదోవ**

**పట్టిస్తున్నారని విమర్శలు**



**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాష, తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది.
మిగతాది 2లో...

## ముఖ్యమంత్రులకు
# మోదీ పెద్దన్న



**ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముంటుందన్న రేవంత్ రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని వ్యాఖ్య**

**మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు.మిగతా 2లో...

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

**పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు**

**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ÷ూజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు.



## అవిశ్వాసానికి ముందే గుంటూరు మేయర్ రాజీనామా



2లో

## పారిశుద్ధ్య కార్మికులతో లోకేశ్ ముఖాముఖి




**గుంటూరు,,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో ముఖాముఖి నిర్వహించారు. మంగళగిరి ఏకో పార్కులో పరిశుద్ధ్య కార్మికుడితో కలిసి చెత్తను తొలగించారు. చీపురు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు.
మిగతాది 2లో...

## పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?



**ట్రంప్ మరో సంచలన నిర్ణయం...**

**రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ దూకుడు**

**దేశాలపై సుంకాలు, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్న అధ్యక్షుడు**

**ట్రంప్ పరిశీలనలో 41 దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశం**

**మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తన, మన అనే బేధాలు లేకుండా దేశాలపై సుంకాలు విధించడం, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్, భూటాన్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే మిగతాది 2లో...

# ఎమ్మెల్యేలకు అవార్డులు?

**ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం...**

**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది.

## అను హాస్పిటల్ నిర్వాకం..
# తల్లికి గర్భశోకం

అప్పుడే పుట్టిన పసికందు.. ఆపైన ఎన్నో నాటకీయ పరిణామాలు

పసికందు బ్రతికుండగానే మృతి చెందినట్లు

తల్లిదండ్రులతో సంతకాలు తీసుకున్న వైనం

అను హాస్పిటల్లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన 8లో

# జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదు

**(మొదటి పేజీ తరువాయి)**

హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**



రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

# సహకరించండి..

**(మొదటి పేజీ తరువాయి)**

కొన్ని రకాల జబ్బులకు ఖరీదైన చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇలాంటివన్నీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.
స్వర్ణాంధ్ర-2047 పేరుతో స్పష్టమైన విధానం తీసుకువచ్చామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఏపీ అన్ని విధాలా విధ్వంసానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి వెళ్లిందని, ఇప్పుడా అప్పులు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని తెలిపారు.

## వివేకా హత్య కేసు దర్యాప్తు వేగం పెంచండి

### గవర్నర్‌ను కలిసి విన్నవించిన సునీత



**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మాజీమంత్రి, దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం విజయవాడ రాజ్‌భవన్‌కు వెళ్లిన సునీత రెడ్డి తన తండ్రి హత్య కేసుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. వివేకాను అతి కిరాతంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేలా చూడాలని కోరారు. హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ జరిగిన పరిణామాలను గవర్నర్‌కు వివరించారు. కాగా, ఈరోజు వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా ముందుగా పులివెందులలో సునీత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి హత్య కేసులో సాక్షులంతా ఒక్కొక్కరిగా అనుమానాస్పద స్థితిలో మృతిచెందుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హత్య జరిగి ఆరేళ్లు గడిచిపోయాయని, అయినా కేసు మాత్రం కొలిక్కి రాలేదంటూ సునీత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత సమయం గడిచినా సీబీఐ కోర్టులో కనీసం ట్రయస్ కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. కేసును సీబీఐ తిరిగి దర్యాప్తు చేపట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పారు సునీత. అయితే కేసు దర్యాప్తును అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. వివేకాను చంపిన నిందితుల్లో ఒక్కరు మినహా అందరూ బెయిల్‌పై బయటే తిరుగుతున్నారని, సాక్షులు మాత్రం చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులను వాగ్మూలం వెనక్కి తీసుకోవాలంటూ నిందితులు హడలెత్తిస్తున్నారని సునీత చెప్పుకొచ్చారు. ఇన్నేళ్లయినా తమ కుటుంబానికి న్యాయం జరగడం లేదని, నిందితులకు కఠిన శిక్ష పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## అవిశ్వాసానికి ముందే గుంటూరు మేయర్ రాజీనామా

**గుంటూరు,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో వైకాపా నుంచి మనోహర్‌నాయుడు మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం మరో ఏడాది ఉండగానే పదవికి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది. మరో వైపు ఫిబ్రవరిలో జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో.. ఆరు స్థానాల్లో తెదేపా, జనసేన కార్పొరేటర్లు విజయం సాధించారు. వైకాపా నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో ఆ పార్టీకి పరాజయం తప్పలేదు. ఈనెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పదవీ కాలం ఉండగానే మనోహర్ తన పదవికి రాజీనామా చేశారు.

## ముఖ్యమంత్రులకు మోదీ పెద్దన్న

**(మొదటి పేజీ తరువాయి)**కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీని కలిశానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోదీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకువెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు.బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌ను నాశనం చేశారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. నగరంలోని అపార్టుమెంట్లకు తగిన డ్రైనేజీ వ్యవస్థ లేదని ఆయన అన్నారు. చెరువులను, కుంటలను పునరుద్ధరించాలని తాము ప్రయత్నిస్తుంటే అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా నగరాన్ని నిర్మించాలని చూస్తే అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

### కడపలో మహానాడులో మహిళలే కీలకం -తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన





**భీమవరం,వఅమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్)::** ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం.గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ෆ÷ట్ చేయటం. నేను ෆ÷ట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని' చెప్పారు.

## టీడీపీ కార్యకర్త దారుణ హత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):**ఏపీలో హత్య రాజకీయాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. కర్నూలులో టీడీపీ నేత సంజన్న హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణను ప్రత్యర్థులు కిరాతకంగా హత్య చేశారు. పాత కక్షలతో మాజీ వాలంటీర్, వైసీపీ కార్యకర్త వెంకటరమణ కొడవలితో రామకృష్ణని నరికాడు. తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు కన్నుమూశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పుంగనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన రామకృష్ణ.. నాలుగైదు రోజుల క్రితం ఓ వీడియోను రిలీజ్ చేశారు. వైసీపీ వ్యక్తుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ అందులో తెలిపారు. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వన్ సైడ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు టీడీపీ కార్యకర్త. వీడియో రిలీజ్ చేసిన నాలుగు రోజుల్లోనే ఈరోజు రామకృష్ణ దారుణ హత్యకు గురవడం సంచలనం రేపింది. కాగా.. అటు కర్నూలులోనూ టీడీపీ నేత సంజన్న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లాలోని శరీన్‌నగర్‌కు చెందిన సంజన్నను కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చంపారు. దుండగుల దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా... అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. సంజన్న గతంలో వైసీపీలో పనిచేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డితో విబేధాల కారణంగా టీడీపీలో చేరారు. అయితే శరీన్‌నగర్‌కు చెందిన రామాంజనేయులు (అంజి)తో సంజన్నకు కొంతకాలంగా విబేధాలు ఉన్నాయి. ఈ క్రమంలో నిన్న రాత్రి మెడిటేషన్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా.. అంజి, అతడి అనుచరులు దారి కాసి మరీ సంజన్నపై దాడి చేశారు. కత్తులతో కిరాతంగా నరకడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించేలోపే సంజన్న ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎలాంటి గొడవలు జరగకుండా శరీన్‌నగర్‌లో పికెటింగ్ ఏర్పాటు చేశారు.

........................................................

## పవన్‌కల్యాణ్ మాటలకు చిరంజీవి ఫిదా

### ట్విటర్ వేదికగా పోస్టు

**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):**జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' ప్రియమైన నా తమ్ముడు పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపోయాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలానే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. గురువారం పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో జనసైనికులు, పవన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన స్పీచ్, మాట్లాడిన కొన్ని విషయాలు రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. స్పీచ్ మొదట్లోనే పవన్ కల్యాణ్ తెలంగాణ గురించి మాట్లాడారు. ఆంధ్ర గడ్డ మీద జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అంటూ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. ' కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు ఆంజనేయ స్వామి దీవెనలు, నా అభిమానుల దీవెనలే. జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ. నాకు గద్దర్ అంటే అభిమానం. నేను దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యాను. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా అనే మాటు నిజం చేశాం' అని అన్నారు.

## పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?

అంశాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 41 దేశాలకు చెందిన పౌరులు యూఎస్ లో అడుగు పెట్టకుండా ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నారని సమాచారం.
ప్రయాణ ఆంక్షలు విధించాలనుకుంటున్న 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు తెలుస్తోంది. మొదటి గ్రూపులో 10 దేశాలు ఉండగా... ఈ దేశాల పౌరులకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేయనున్నారట. ఈ గ్రూపులో ఆఫ్ఘనిస్థాన్, ఉత్తరకొరియా, క్యూబా, ఇరాన్, సిరియా తదితర దేశాలు ఉన్నాయి. ఇక రెండో గ్రూపులో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలను అమలు చేయనున్నారని సమాచారం. ఈ దేశాల వారికి పర్యాటక, విద్యార్థి వీసాలతో పాటు ఇతర వలస వీసాలను జారీ చేయకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, వీటికి కొన్ని మినహాయింపులు ఉండే అవకాశాలున్నాయి. అలాగే మూడో గ్రూపులో పాకిస్థాన్, భూటాన్, మయన్మార్‌తో సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు సమాచారం. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ లోపాలను పరిష్కరించడానికి ప్రయత్నాలు చేయకపోతే ఆయా దేశాల పౌరులకు యూఎస్ వీసా జారీని పాక్షికంగా నిలిపివేయడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.
అయితే, ఈ జాబితాలో మార్పులు ఉండవచ్చని, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇంకా దీనిని ఆమోదించాల్సి ఉందని సమాచారం.

## పారిశుద్ధ్య కార్మికులతో లోకేశ్ ముఖాముఖి

కార్మికుడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అని వివరాలు అడిగారు. తమ పిల్లలు ఇద్దరిని ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తున్నాను అని తెలిపారు.మంగళగిరి అభివృద్ధికోసం ఏఏ పనులు చేపట్టాలని కార్మికుడిని ప్రశ్నించారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగారు. వీధిలో చేత్త వేయకుండా చెత్త బండ్లలో వాటిని వేస్తే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని కార్మికుడు సూచించాడు.

## ఎమ్మెల్యేలకు అవార్డులు?

ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది.ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.




# జిల్లాలో మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**కర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్):** కొండారెడ్డి బురుజు వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గారు, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , కమీషనర్ యస్.రవీంద్ర బాబు , ఆర్డీవోలు భరత్, సందీప్, నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల అంశమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తాం- ప్లాస్టిక్ వస్తువులను పునర్వినియోగిస్తాం అనే అంశంపై ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించిన జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టరు.

# కేఫా ప్రార్ధన మందిరాన్ని ప్రారంభించిన ముఖ్య ప్రసంగీకులు జెఫన్యా శాస్త్రి



**కర్నూలు ప్రతినిధి మార్చి 15(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలోని జోహరాపురం వద్ద నూతనంగా నిర్మించిన కేఫా టీవీ మందిర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కేఫా ప్రార్ధన మందిరాన్ని విశాఖ కు చెందిన ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ టి. జెఫన్యా శాస్త్రి ప్రారంభించారు. ఈసందర్భంగా పాస్టర్ జెఫన్యా శాస్త్రి ప్రత్యేక ప్రార్థనలు చేసి మాట్లాడుతూ జోహరాపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల క్షేమం కోసం ఈమందిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చే భక్తులకు మేలు జరగాలని ఆయన కోరారు. పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు కొన్ని అనివార్య కారణాలచేత రాలేకపోయారని తెలిపారు.స్థానిక సంఘకాపరి ఫిలిఫ్స్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాస్టర్ జెఫన్యా శాస్త్రి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సద్గుణ రాజు, బాస్కర్, జాన్, తిరుపాల్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి.






**కర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు , ఆటోలు కలిగిన 350 మంది డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వక్కెరవాగు దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ.వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.వాహనదారు లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధ నలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. డ్రైవర్లకు డ్రైవింగ్‌లో 5 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు.డ్రైవింగ్ లైసెన్సులు , ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లు కలిగి ఉండాలన్నారు. అత్యవసర , ప్రమాద సమయాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

## జెడ్పీటిసి దాది పోగు సుంకన్న

**వెల్దుర్తికర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్ ):**



పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి తెలుగు తల్లి విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమం మేయర్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటిసి దాది పోగు సుంకన్న హాజరై కార్యక్రమం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని రూపొందించరు అని తెలియజేశారు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యత వన్ టైం ప్లాస్టిక్ నియంత్రించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయకంటి శ్వేత మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నాథ్, జెడ్పీటిసి దాది పోగు సుంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, అంబాసిడర్లు, పాల్గొన్నారు

# నగరపాలక మొండి బకాయిలపై ఉక్కుపాదం

**-దీర్ఘకాలికంగా బకాయిలు చెల్లించని గృహాల కొళాయిలు కట్ - నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**





**కర్నూలు ప్రతినిధి మార్చి15-(రిపబ్లిక్ న్యూస్)** నగరపాలక సంస్థకు దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. కృష్ణ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్వోలు, రెవెన్యూ ఇంస్పెక్టర్లు, ప్రత్యేక అధికారులు, ఏఈలు, అడ్మిన్, ఎమినిటీస్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్షించారు. అంతకన్నా ముందు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమైనవని, అవి లేకపోతే నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించడం అసాధ్యమన్నారు. ఆస్తి పన్ను చెల్లింపునకు ఎటువంటి గడువు, రాయితీ లేదని, తక్షణమే గృహ యజమానులు, వాణిజ్య దుకాణాల వ్యాపారస్తులు పన్నులను చెల్లించాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే మొండిబకాయి దుకాణాలను సీజ్ చేశామని, అలాగే 64 తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్ చేశామని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని, ప్రజల కోసమే తమ తపన అని స్పష్టం చేశారు. ఆస్తి పన్నులు 58.41 శాతం, కొళాయి చార్జీలు 25.98 శాతం వసూళ్ళు పూర్తి అయిందని వెల్లడించారు. నగర ప్రజలు సత్వరమే పన్నులు చెల్లించి, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదనపు కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్వో జునైద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

## ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే











**కర్నూలు, ప్రతినిధి మార్చి 15:- (రిపబ్లిక్ న్యూస్)** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నగరం లోని కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రిందట మన ఇంటికి పెద్దవారు వచ్చినప్పుడు గొడుగు, చేతి సంచి, ఇత్తడి మరచెంబు తో వచ్చేవారని, ప్రస్తుత కాలంలో అవన్నీ వెళ్లిపోయి, వాటి స్థానంలో ప్లాస్టిక్ ఆక్రమించి, ప్లాస్టిక్ సంచులు , ప్లాస్టిక్ నీటి బాటిళ్లు వచ్చాయన్నారు.. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరిస్తూ, ప్లాస్టిక్ కొన్ని వందల సంవత్సరాల తరువాత కూడా నిర్వీర్యం కాకుండా అలాగే ఉండిపోతుందన్నారు..అందువల్ల ప్లాస్టిక్ అవశేషాలు మనం తినే అన్ని రకాల ఆహార పదార్థాల లో చేరి, చాలా రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి ప్లాస్టిక్ ను మన దైనందిక జీవితం నుండి నిషేధించుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేయాలన్నారు. ప్లాస్టిక్ ను భూమిపై పడవేయకుండా తిరిగి ఉపయోగించుకునే విధంగా చర్యలు కూడా చేపట్టాలని, మార్కెట్ కు వెళ్ళినప్పుడు చేతి సంచిని తీసుకుని వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ రోజు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి- పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి అన్న అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ,వార్డులలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, ఆరోగ్యానికి చాలా నష్టం కలుగుతుందన్నార..ప్లాస్టిక్ దుష్ప్రభావం సముద్ర జలాలను కూడా ప్రభావితం చేస్తోందని, ప్లాస్టిక్ వల్ల నేల, నీరు కలుషితం అవుతున్నాయని తెలిపారు...ప్లాస్టిక్ దుష్ప్రభావాలు ఆహారంపై కూడా పడడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు..అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సమావేశంలో పాల్గొన్న ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ భోజన ప్లేట్లు,నేలను శుభ్రం చేసే ప్లాస్టిక్ ఫ్రీ మాప్ లు తదితర వస్తువుల ప్రదర్శనను తిలకించారు..తదుపరి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మొక్కలు నాటి, కొండా రెడ్డి బురుజు దగ్గర స్వచ్ఛతా కార్యక్రమం లో పాల్గొని రోడ్లను శుభ్రపరిచారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి , ఈఈ సురేష్ , డి.టి.సి శాంతి కుమారి ,ఆర్.టి.ఓ బర్వాత్ చౌహాన్, , హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ ,పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 22 నుండి 28 వరకు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించండి-డివైఎఫ్ఐ







**కర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరం,డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన శనివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ మార్చి,22 నుంచి 28 వరకు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సభలు,సమావేశాలు కాగడాల ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అతి చిన్న వయసులోనే భారతదేశానికి బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి చేయడానికి నవ్వుతూ ఉరికంభమెక్కిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అని కోనియడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సోషలిస్ట్ ప్రభుత్వం ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతుందని నమ్మినవారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశాన్ని నిరుద్యోగం డ్రగ్స్ పేదరికం పట్టి పీడిస్తుందని అన్నారు.భగత్ సింగ్ పూర్తితో పోరాడి యువతి యువకులందరూ నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రతి సంవత్సరం జనవరి,1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని,మెగా డీఎస్సీ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి మొదటి సంతకం పెట్టారు.ఇప్పటిదాకా మొదటి సంతకానికి మోక్షం కాలేదని తెలిపారు.గ్రూప్ 2,నిరుద్యోగ భృతి,20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వంపై యువతి,యువకులు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలో నిరుద్యోగం,వలసలు పేదరికం విలయతాండం చేస్తుందని చెప్పారు.కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల వారసత్వాన్ని కాపాడుకోవడానికి పెట్రేగిపోయిన మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరుద్యోగానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగులను కుటమి ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తుందని పేర్కొన్నారు.ఉద్యమం ద్వారా మాత్రమే నిరుద్యోగ సమస్య డ్రగ్ సమస్య మతోన్మాదాన్ని నివారించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.సురేష్ కుమార్,వీరేష్,జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా,అబ్దుల్, జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్,శ్రీనివాసులు, మహేష్,వెంకటేష్, శిరీష,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపండి

**జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయండి -రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే**






**కర్నూలు, ప్రతినిధి మార్చి 15: (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రహదారులు, భవనాలు మరియు రవాణా శాఖలో చేపడుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో ఏవైనా ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో క్రిటికల్ గా ఉన్న రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద రూ.19.52 కోట్ల తో 822 కిలోమీటర్లలో జరుగుతున్న పనులకు సంబంధించి, ఇప్పటివరకు 798 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేసి 97 శాతం పనులు పూర్తి చేశారని, పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.. సి కేటగిరి లో నాబార్డ్ , ఎస్హెచ్ ప్లాన్, ఎండీఆర్ ప్లాన్, అదనపు ఎండీఆర్ ప్లాన్ కింద 28 పనులకు గాను 250 కిలోమీటర్లకు 101.51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకొని వచ్చారు..ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి 2.34 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణపు పనులను జాయింట్ కలెక్టర్, కర్నూలు మునిసిపల్ కమిషనర్ల తో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవర్ ల అవసరం పెద్ద ఎత్తున ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 10 వేల మంది డ్రైవర్లను శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు.. ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్స్ ను కూడా ప్రమోట్ చేస్తున్నామన్నారు..వాహనాల రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్, రిజిస్ట్రేషన్ అంశాలపై నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫ్ కమీషనర్ ను ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత తదితరులు పాల్గొన్నారు.

## మన పరిసరాలను- మనం పరిశుభ్రతగా ఉంచుకోవాలి

**:- కె.సురేష్ బాబు(పాములపాడు ఎస్సై).**



**పాములపాడు మార్చి 16 రిపబ్లిక్ న్యూస్:-** మన పరిసరాలను-మనమందరము పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి వంగలపూడి అనిత,డిజిపి, జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పి ల ఉత్తర్వుల మేరకు పాములపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏఎస్ఐ- యేసయ్య, హెడ్ కానిస్టేబుల్ లు ఎం.వి.రమణ, ఎం. షేక్షావలి, కానిస్టేబుల్ రసూల్ తదితర సిబ్బందితో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది స్టేషన్ చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి, వాటిని కుప్పగా వేసి కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ- కే.సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మనమందరం కూడా మన ఇంటిని, మన చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చదనం కోసం చెట్లను నాటుకుంటే మనకు ఎటువంటి రోగాలు రావని అన్నారు. ఈ విధంగా శుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలు, క్రిమి కీటకాలు, ఈగలు, విష సర్పాలు మన దరిదాపులకు రావన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను సిబ్బందితో చేయించారు.

# వృషభ బల ప్రదర్శన పోటీలు ప్రారంభం




**బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న టిడిపి యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి**

**గడివేముల రిపబ్లిక్ న్యూస్. (మార్చి 15) :** మండలంలోని ఉండుట్ల రంగనాయక స్వామి మరియు రంగాల్ ధర్వేశ్ ఖాద్రి తిర్నాల మహెూత్సవ సందర్భంగా శనివారం నాడు రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభ బల ప్రదర్శన బండలాగుడు పోటీలను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వృషభల బలప్రదర్శన బండలాగుడు పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం తిరుణాల సమయంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు జాతి వృషభ పోటీలలో 6 జతల వృషభ లు పాల్గొన్నాయని అందులో గెలుపొందిన వృషభ యాజమాన్యాలకు ఫెస్టివల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బహుమతులను అందజేస్తారని తెలిపారు. వృషబాల బాల ప్రదర్శన వద్ద ఎటువంటి సంఘటన జరగకుండా సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నాగార్జున రెడ్డి గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి సీతారాంరెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, కంది శ్రీనివాసులు, జయప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అంగజాల కృష్ణ యాదవ్, వంగాల మురళీమోహన్ రెడ్డి, దేశం నారాయణరెడ్డి, చైర్మన్ ఏ రామకృష్ణుడు, వెంకట్ నాయుడు, బాల రంగారెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

### గెలుపొందిన వృషభ యాజమాన్లకు బహుమతులు ప్రధానం.,...

శ్రీ ఉన్నట్ల రంగనాయక స్వామి మరియు రంగల్ దర్వేష్ ఖాద్రి సందర్భంగా ఆలయ చైర్మన్ రామకృష్ణుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వృషభ పోటీలలో గెలుపొందిన యాజమాన్లకు న మొదటి బహుమతి 40,000, రెండోవ బహుమతి 30 వేలు, మూడో బహుమతి 20 వేల రూపాయలు, నాలుగో బహుమతి 10వేల రూపాయలు ఐదవ బహుమతి 5వేల రూపాయలను నిర్వాహకులు టిడిపి నాయకులు వంగాల మురళీమోహన్ రెడ్డి, హర్షవర్ధన్, దేశం నారాయణరెడ్డి, బాల రంగారెడ్డి, చైర్మన్ ఏ రామకృష్ణుడు, వెంకట్ నాయుడు, ధర్మ కర్తల చేతుల మీదుగా గెలుపొందిన వృషభల యజమానులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాలు చెందిన రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గౌరు జనార్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు



**దర్గా వద్ద ప్రత్యేక ఫాతిహాలు ఇస్తున్న టిడిపి యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి**

**గడివేముల రిపబ్లిక్ న్యూస్. (మార్చి 15) :** మండలంలోని శ్రీ ఉండుట్ల రంగనాయక స్వామి మరియు రంగల్ ధర్వేష్ ఖాద్రి తిరుణాల మహెూత్సవ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, శ్రీ ఉండుట్ల రంగనాయక స్వామి దేవస్థానం నందు మరియు రంగం నరేష్ ఖాద్రి కి ప్రత్యేక ఫాతిహాలు మరియు రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అధికారి నాగ ప్రసాద్ టిడిపి యువ నాయకుడు గౌడు జనార్ధన్ రెడ్డిని పూర్ణకుంభముతో స్వాగతం పలికి పూజానంతరం పూలమాలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంగాల మురళీమోహన్ రెడ్డి, దేశం నారాయణరెడ్డి, బాల రంగారెడ్డి, హర్షవర్ధన్, సుదర్శన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఏ రామకృష్ణుడు, కంది శ్రీనివాసులు, కృష్ణ యాదవ్, జయప్రకాశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మూడో శనివారం సందర్భంగా

# స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమం





**కర్నూలు ప్రతినిధి మార్చి 15 ( రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రతి నెల మూడో శనివారం లో భాగంగా ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమంలో ఆసుపత్రి ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీ నిర్వహించి ఆసుపత్రి ఆవరణ మరియు పలు విభాగాలలో పరిశుభ్రపరిచారు, ఆస్పత్రి ఆవరణ మరియు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని స్లోగాన్ని వినిపించి వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బందితో కలసి ప్రతి ఒక్క వైద్య సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం భాగస్వామ్యం చేశారు.
స్వచ్ఛ ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆసుపత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు.
ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు మరియు డా.సీతారామయ్య, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.ప్రకాష్, సిఎస్ఆర్ఎం డా.హేమనలిని, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.రామ్ శివ నాయక్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ రంజిత్ భాష**

కర్నూలు ప్రతినిధి మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్) సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్, ప్రతి డివిజన్, మండల స్థాయిలో జరుగుతుందని తెలియజేశారు సునియన ఆడిటోరియం నుంచి ప్రజల ద్వారా వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు,ప్రజలు కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# ఏరు దాటాక తెప్ప తగలేసినట్టుగా ఉంది

### జనసేన సభలో నాగబాబు వ్యాఖ్యలపై అంబటి స్పందన



అమరావతి, మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్) పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపుకు తామే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ అని జనసేన నేత నాగబాబు చేసిన వ్యాఖ్యల పట్ల వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. నాగబాబుకు పదవి రాగానే చాలా తేడా కనిపిస్తోందని అన్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసినట్టుగా ఉందని విమర్శించారు. నాడు పిఠాపురంలో పవన్ ను మీరే గెలిపించాలన్నారు... ఇప్పుడు వర్మ, మీ ఖర్మ అంటున్నారు... కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారు... పిఠాపురం మీ అడ్డా అంటున్నారు... ఇక్కడ మీరు గెలిచింది తొలిసారి మాత్రమే అని అంబటి స్పష్టం చేశారు. ఇక జగన్ ఓ హాస్యనటుడు అని, వైఎస్ కొడుకు కాబట్టే సీఎం అయ్యాడని జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు వ్యాఖ్యలు చేయడంపైనా అంబటి రాంబాబు స్పందించారు. చిరంజీవి తమ్ముడు కాకపోయి ఉంటే పవన్ కల్యాణ్ పరిస్థితి ఏమిటి? అని సూటిగా ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ఏంటనేది క్లైమాక్స్ లో తెలుస్తుందని అన్నారు. జగన్ ఓ కమెడియన్ అని నాగబాబు అంటున్నారని... ఢిల్లీ పీఠానికే భయపడని వ్యక్తి జగన్ అని అంబటి స్పష్టం చేశారు. మీరా జగన్ గురించి మాట్లాడేది... మీరు ఇక్కడిదాకా రావడానికే 16 ఏళ్లు పట్టింది అని విమర్శించారు. నిన్న జనసేన సభకు వచ్చిన జనాన్ని చూసి జబ్బలు చరుచుకోవాల్సిన అవసరం లేదని, అధికారం ఉంది కాబట్టి డబ్బు ఖర్చు పెట్టారు... జనం వచ్చారు... ఇందులో విశేషమేమీ లేదని అన్నారు. అసలు, పిఠాపురంలో జరిగింది దశ దిశ లేని సభ అని, ఏం చెప్పాలనుకున్నారో అది చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు.

# జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపండి

## జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద పెండింగ్ లో ఉన్న టీవీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే

కర్నూలు, ప్రతినిధి మార్చి 15(రిపబ్లిక్ న్యూస్) జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రహదారులు, భవనాలు మరియు రవాణా శాఖలో చేపడుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో ఏవైనా ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో క్రిటికల్ గా ఉన్న రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద రూ.19.52 కోట్ల తో 822 కిలోమీటర్లలో జరుగుతున్న పనులకు సంబంధించి, ఇప్పటివరకు 798 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేసి 97 శాతం పనులు పూర్తి చేశారని,





పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.. సి కేటగిరి లో నాబార్డ్ , ఎస్పెచ్ ప్లాన్, ఎండీఆర్ ప్లాన్, అదనపు ఎండీఆర్ ప్లాన్ కింద 28 పనులకు గాను 250 కిలోమీటర్లకు 101.51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చారు.ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి 2.34 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణపు పనులను జాయింట్ కలెక్టర్, కర్నూలు మునిసిపల్ కమిషనర్ల తో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవర్ ల అవసరం పెద్ద ఎత్తున ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 10 వేల మంది డ్రైవర్లను శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు.. ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్స్ ను కూడా ప్రమోట్ చేస్తున్నామన్నారు..వాహనాల రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్, రిజిస్ట్రేషన్ అంశాలపై నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫ్ కమీషనర్ ను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు





**కర్నూలు ప్రతినిధి మార్చి 15(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని, విద్యార్థులు వడదెబ్బకు గురి కాకుండా, చల్లని పదార్థాలు తీసుకొని, ఆరోగ్యంగా ఉండాలని నేపథంతో రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చేసినందుకు రాయలసీమ యూనివర్సిటీ అధ్యాపక బృందం, యూనివర్సిటీ స్టూడెంట్స్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులకు సేవాగుణం అలవడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజి అధ్యాపకులు డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డి, కె. చిన్నయ్యతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

## శ్రీకారం చుట్టిన టిడిపి జిల్లా సీనియర్ నాయకులు యుద్ధం వెంకటరమణ




**కర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్)** : పాణ్యం నియోజవర్గం లోని ఉలిందకొండ గ్రామంలో ప్రతినెల మూడో శనివారం పచ్చదనం- పరిశుభ్రత, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ -ఆంధ్ర కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు యుద్ధం వెంకటరమణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన యుద్ధం వెంకటరమణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని తెలియజేస్తూ ప్లాస్టిక ను నిర్మూలిద్దాం అని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు గ్రీన్ అంబాసిడర్లు చెత్త తొలగిస్తూ పరిశుభ్రలను శుభ్రంగా ఉంచారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు యుద్ధం వెంకటరమణ, యుద్ధం శ్రీకాంత్, మండల విస్తరణ అధికారి , పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు

# నంద్యాలలో నూతన విష్ణా ఆసుపత్రి ప్రారంభం

## ప్రారంభించిన ఐఎంఏ నాయకులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు

**డాక్టర్ జొన్నలగడ్డ వికాస్ ఆధ్వర్యంలో ఆధునిక శస్త్ర చికిత్సల ఎముకలు, కీళ్ల విభాగం.**

**. డాక్టర్ కృష్ణ సాహితీ ఆధ్వర్యంలో ఆధునిక కంటి చికిత్సల విభాగం**

**మార్చి 16 నుండి 31 వరకు ఉచిత ఓపిడి సేవలు అందిస్తారు.**

నంద్యాల మార్చి 15( రిపబ్లిక్ న్యూస్) :

పట్టణంలోని పద్మావతి నగర్ మెయిన్ రోడ్డులో ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ జొన్నలగడ్డ వికాస్, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ కృష్ణ సాహితి ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విష్ణా ఆసుపత్రి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి నంద్యాల ప్రముఖ వైద్యులు ప్రారంభించారు.

ప్రధాన భవనాన్ని డాక్టర్ వికాస్ తండ్రి బద్రి నారాయణ ప్రారంభించగా,రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల కార్యదర్శి డాక్టర్



ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభిస్తున్న డాక్టర్‌రవి కృష్ణ.

పనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ రాణి, మహిళా వైద్య విభాగం నాయకులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య ,డాక్టర్ నర్మద, డాక్టర్ నాగమణి, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ లక్ష్మయ్య, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ మురళి,డాక్టర్ జగన్, ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఓ పి డి ,స్పెషల్ రూమ్స్ విభాగం, జనరల్ వార్డు, ఎమర్జెన్సీ చికిత్స విభాగం, లేబరేటరీ, ఎక్సరే విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ నంద్యాలలో అత్యాధునిక వసతులతో ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్సల విభాగం, నేత్ర చికిత్సల విభాగం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ జొన్నలగడ్డ వికాస్,డాక్టర్ కృష్ణ సాహితి వివిధ ఆస్పత్రులలో పనిచేసి నైపుణ్యం గడించారని, ఆ అనుభవంతో నూతన ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు నంద్యాల ప్రాంత ప్రజలకు అందుబాటు వ్యయంలో అందించాలని కోరారు. డాక్టర్ జొన్నలగడ్డ వికాస్, డాక్టర్ కృష్ణ సాహితి మాట్లాడుతూ నగరాలకు దీటుగా అన్ని రకాల అత్యాధునిక పరికరాలతో నంద్యాలలో ఆసుపత్రి ఏర్పాటు చేశామని అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచితంగా ఓపిడి సేవలు అందిస్తామని నంద్యాల ప్రాంత ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దక్షిణాది తురుపుముక్క పవన్ కళ్యాణ్ !

**అమరావతి,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యానాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా



అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్యాది రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని ఇలా చెబుతూ పోతుంటే...ఆయన ధృడసంకల్పాన్ని చూడవచ్చు. ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజకీయంగా విభేదించినా పవన్ కళ్యాణ్ దక్షిణ భాతర దేశంలో మరో అద్భుతమైన నేతగా నిలబడతారనడంలో సందేహం లేదు.






# తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి

## : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్న మంత్రి

### జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వం - నీటి ఎద్దడిపై అధికారులు త్వరితగతిన స్పందించండి

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు**

**నంద్యాల ప్రతినిధి,**
**మార్చి 15, రిపబ్లిక్ న్యూస్:-**
వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వేసవి తీవ్రత దృష్ట్యా రూరల్, అర్బన్ ప్రాంతాల్లో సరఫరా చేయాల్సిన త్రాగునీటి సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కారణంగా ప్రస్తుతం భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న క్రమంలో వచ్చే వర్షాకాలం సీజన్ వరకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. తాగునీటి ఎద్దడిపై స్థానికంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.







#### తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి

రేపు రాబోయే కాలంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. వేసవిలో ఒక్కోసారి సడన్ గా భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు పనిచేయకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, అందుకు ముందుగానే ప్రత్యామ్నయం చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుదన్నారు. అలా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒక రెండు రోజుల్లో పరిష్కరించవచ్చన్నారు. నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తినప్పుడు ఉద్యోగుల అశ్రద్ధ అలసత్వం వహిస్తే, ప్రజలు ఇబ్బంది పడితే అంతిమంగా అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణం అవుతుందన్నారు.

#### తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా

తాగునీటికి సంబంధించి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, నిధుల విషయం ఆలోచించవద్దని ఈ విషయంలో ముఖ్యమంత్రి సైతం భరోసా ఇచ్చారన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై కలెక్టర్, శాసనసభ్యులు దృష్టికి తీసుకువస్తే తగిన నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

#### జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వం

గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకంలో చూపిన అశ్రద్ధ వల్ల నేడు చాలా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు కడితే పైప్ లైన్లు లేని పరిస్థితి.. పైప్ లైన్లు నిర్మించిన చోట వాటర్ ట్యాంకులు కట్టని పరిస్థితి.. కొన్ని చోట్ల అయితే కనీసం నీటి వనరులు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టిన పరిస్థితి నెలకొందన్నారు.

#### నీటి ఎద్దడి పై అధికారులు త్వరితగతిన స్పందించాలి

ఏ ప్రభుత్వ అధికారంలో ఉన్న ప్రభుత్వ నిధులు వృధా కాకూడదన్నారు. గ్రామాలలో స్థానికంగా ఉన్న క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎమ్మెల్యేలు నివేదిక అందిస్తే అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల నిధులు కేటాయించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు. జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ నీటి ఎద్దడి ఉందని మీడియాలో రావడం కంటే ముందే అధికారులు స్పందించాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయి అధికారులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 489 గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి రిజర్వాయర్లో నిల్వలో ఉన్న నీటి లభ్యతను బట్టి పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో ప్రణాళిక సిద్ధం చేసుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవాలన్నారు. 2.5 లక్షల ఎకరాలకు రైతులకు సాగునీటిని అందించే క్రమంలో నీటి కొరత లేకుండా వారబంధి పద్ధతిలో నీతిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో దాదాపు 25 అడుగుల లోతులో భూగర్భ జలాలు ఇంకిపోయాయని నీటి వనరులను అన్వేషించి తాత్కాలిక నీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి నంద్యాల జిల్లాకు రావలసిన జిల్లా పరిషత్ నిధులను కోటి రూపాయల నిధులను మంజూరు చేస్తే అత్యవసర గ్రామాల్లో నీటి సరఫరాకు వినియోగించే అవకాశం ఉంటుందన్నారు.








జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటే అందుకు తగ్గ ప్రతిపాదనలు సంబంధిత ఇంజనీర్ల నుండి ప్రతిపాదనలు వచ్చినట్లయితే జిల్లా పరిషత్ నిధుల నుంచి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డోన్ ప్రాంతంలో అధిక శాతం వర్షాధార మీద ఆధారపడి ఉంటుందని....వీటిని దృష్టిలో ఉంచుకొని ప్యాపిలి మండలంలో బోర్ వెల్స్ కూడా వేయడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా ఏ మండలాల్లో కూడా త్రాగు నీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎన్హెచ్ 340బి రహదారి వేయడం వల్ల పైప్ లైన్ కూడా డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ సుగాలిమెట్ట మోడల్ స్కూల్ లో త్రాగునీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని వాటిని పరిష్కరించాలన్నారు. తోగరుచేడులో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు పడిపోయే స్థితిలో ఉందని దానిని పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా తమ్మరాజుపల్లె, నెరవాడ, ఉండుట్ల, ఎల్.కె. తాండా గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పాణ్యం మండలం ఉర్దూ పాఠశాలలో నీటి సమస్య ఉందని, అదే విధంగా గడివేముల మండలంలో పెసరవాయి, చింతనూరు నీటి లభ్యత ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బూజునూరు గ్రామంలో పైప్ లైన్ డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ట్యాంకుల్లో వంద శాతం నీరు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత నందికొట్కూరు మున్సిపాలిటీకి సుమారుగా 30 లక్షల రూపాయలకు త్రాగు నీటి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఎర్రగూడూరు మండల పరిధిలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములవ్వాలి

## - స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్



వీధులను శుభ్రం చేస్తున్న తహసిల్దార్ పద్మావతి

**బండి ఆత్మకూరు, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):-** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలు భాగస్వాములు అవ్వాలని మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో దస్తగిరిలు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు స్వయంగా వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతినెల మూడో శనివారం అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను చైతన్య పరచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి అధికారి మొదలుకొని మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను చైతన్య పరిచారు. ఇందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్రకు కట్టుబడి ఉంటామని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల నైపుణ్యాలు పరిశీలించాలి

## -అన్వర్ భాష,స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్



కర్నూలు ప్రతినిధి మార్చి 15(రిపబ్లిక్ న్యూస్)
విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించడం కమ్యూనికేషన్, ప్రదర్శన నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చెందడానికి విద్యార్థి నేతృత్వంలోని సమావేశాలు ఉపయోగపడతాయని స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష తెలిపారు. శనివారం స్థానిక మాధవ్ నగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో స్టూడెంట్ లీడ్ ప్రోగ్రాం (ఎస్ ఎల్ సి) ఘనంగా నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి క్లస్టర్ ప్రిన్సిపల్ హాజరై ఎస్ ఎల్ సి ప్రదర్శనను పరిశీలించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తమకు నచ్చిన అంశంపై ఒక భావనను చిన్న ప్రదర్శన ద్వారా మూడు రోజులుగా జరగడం విశేషమన్నారు.పిల్లల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు గమనించి ఆచరణలో పెట్టిన వాటిని అభ్యాసన రూపంలో చురుకుగా పాల్గొనే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.విద్యార్థులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని తమకు నచ్చిన రీతిలో ప్రదర్శించే విధంగా నారాయణ విద్యాసంస్థలు చిన్నారులను ప్రోత్సహిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అరుణ,వైస్ ప్రిన్సిపల్ రాధ పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత పల్లె వెలుగు ప్రయాణం

## సుధారాణి,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్




**కర్నూలు ప్రతినిధి**
**మార్చి 15(రిపబ్లిక్ న్యూస్)**
మార్చి,17 నుండి 31 వరకు జరుగు యస్.యస్.సి.పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్ర ప్రదేశ్ ప్రజా రవాణా విభాగం (ఎపిఎస్ ఆర్ టిసి)విద్యార్థినీ,విద్యార్థుల నివాసస్థానం నుండి పరీక్షాకేంద్రం వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.17 నుండి 31 వరకు జరుగు యస్.యస్.సి.పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ,విద్యార్థులు,తమ వద్ద బస్సు పాసు లేనప్పటికీ,తమ ఒరిజినల్ హాల్ టిక్కెట్లు సర్వీసు కండక్టరుకి చూపి అన్ని పల్లెవెలుగు (ఆర్డినరీ),అల్ట్రా పల్లెవెలుగు (ఆర్డినరీ) బస్సులలో తమ నివాస స్థానం నుండి పరీక్షాకేంద్రం వరకు,పరీక్షా కేంద్రం నుండి తిరిగి తమ నివాస స్థానానికి ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు.ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం మార్చి 17 నుండి 31 మార్చి వరకు కేవలం పరీక్షా దినములలో,పరీక్షా సమయాలలో మాత్రమే ఉంటుందన్నారు. ఒకవేళ ప్రభుత్వం 17 నుండి 31 వరకు, ఏరోజునైనా సెలవుగా ప్రకటించినా,ఆ రోజుల్లో పరీక్ష ఉంటే,ఈ ఉచిత ప్రయాణం అనుమతించబడును.యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థులు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.





# అరువు గొంతు కాదు అసలు గొంతే!

ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. సౌత్ లో మళ్లీ అవకాశాలతో బిజీ అవుతోంది. కోలీవుడ్ , టాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం సూర్యతో రెట్రో, విజయ్ 69వ చిత్రం జన నాయగన్‌కాంచన-4లో నటిస్తోంది. అలాగూ కూలీ చిత్రంలో ఐటం భామగాను అలరించబోతుంది. ఇవన్నీ సక్సెస్ అయితే పూజాహెగ్డేకి తిరుగుండదు. మళ్లీ మునుపటిలా బిజీ అయిపోతుంది. సక్సెస్ కోసం అమ్మడు చేతిలో ఉన్న ఏ ఒక్క అవకాశం వదులు కోవడం లేదు. నిరంతర శ్రమ జీవిగా మారుతుంది. ఇంత వరకూ డబ్బింగ్ విషయంలో ఇతర ఆర్టిస్టులపై ఆధారపడిన అమ్మడు తొలిసారి సొంత గాత్రం వినిపించడానికి రెడీ అవుతోంది. రెట్రో సినిమా కోసం తానే స్వయంగా డబ్బింగ్ చెబుతుందిట. దీనిలో భాగంగా అమ్మడు ట్రైనర్ సమక్షంలో తమిళ్ నేర్చుకుంటుంది. ఇతర సినిమా షూటింగ్ లలో పాల్గొంటూనే ఖాళీ సమయంలో తమిళ్ ప్రాక్టీస్ పై దృష్టి పెడుతుంది. ట్రైనింగ్ సహా భాషపై పట్టు రాగానే పూజాహెగ్డే డబ్బింగ్ పనులు మొదలు పెడుతుందని సమాచారం. రెట్రో కి డబ్బింగ్ సెట్ అయితే గనుక లైన్ లో ఉన్న మిగతా చిత్రాలకు తానే డబ్బింగ్ చెప్పే అవకా శాలున్నాయి. డబ్బింగ్ చెప్పడం పై పూజాహెగ్డే సంతోషాన్ని వ్యక్తం చేసింది. తమిళ్ లోనే కాకుండా ఇతర భాషల చిత్రాల్లో కూడా తానే స్వయంగా డబ్బింగ్ చెబుతానని తెలిపింది. కీర్తి సురేష్, రష్మికా మందన్నా లాంటి వారు సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం ప్రొఫెషనల్ గా వాళ్లకు ఎంతో కలిసొచ్చింది. వాళ్ల పాత్రలకు వాళ్లే డబ్బింగ్ చెప్పడంతో తెరపై పాత్రలు పండటానికి ఎంతో ఆస్కారం ఉంటుంది. ఆ విషయంలో పూజాహెగ్డే కాస్త ఆలస్యం చేసింది.




## నిర్మాతగా మారిన సమంత..
# తొలి సినిమా విడుదలకు రెడీ

ప్రముఖ కథానాయిక సమంత గత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలేవీ సెట్స్ మీద లేవు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషీ' తరువాత ఆమె మరో చిత్రం అంగీకరించలేదు. ప్రస్తుతం ఈ కథానాయిక తన ఆరోగ్యంపైనే దృష్టి పెట్టింది. త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్‌తో కొత్త ప్రాజెక్టులు అంగీకరించనుందని సమాచారం. ఇదిలా ఉండగా సమంత నిర్మాతగా మారి సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ నిర్మాణంలో తొలి ప్రాజెక్ట్‌గా 'శుభం' పేరుతో ఓ తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఆమె పూర్తి స్థాయి నిర్మాతగా అడుగుపెడుతున్నారు. వసంత్ మరిగంటి అందించిన కథతో సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పూర్తి వినోదాత్మకంగా ఉండటంతో పాటు ఈ చిత్రంలో పలు థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని యూనిట్ చెబుతోంది. సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణిలు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో కనిపిస్తారు.
త్వరలోనే ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్‌సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్‌చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్‌లు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలుస్తాయి.

## 'కోర్ట్' సినిమా బ్యూటీ ..
# కాకినాడ శ్రీదేవి హాట్ టాపిక్!

కాకినాడ శ్రీదేవి .. 'కోర్ట్' సినిమా చూసినవారికి ఈ బ్యూటీని కొత్తగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఈ సినిమాకి సంబంధించిన ఇంటర్వ్యూలలో .. ఈవెంట్స్ లో ఈ అమ్మాయిని చూశారు గానీ పెద్దగా పట్టించుకోలేదు. గ్లామరస్ గా కనిపించలేదు గానీ, ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ మాత్రం ఉందని అనుకున్నారు. అయితే నిన్న విడుదలైన ఈ సినిమాకి వెళ్లినవాళ్లు ఈ అమ్మాయికి అభిమానులు కాకుండా బయటకి రాలేకపోయారు. అందుకు కారణం ఆ అమ్మాయి సహజమైన నటన అనే చెప్పాలి. శ్రీదేవి ఇంతకుముందు ఒకటి రెండు సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేసిందట .. ఈ విషయాన్ని ఇంటర్వ్యూలలో తనే చెప్పింది. కాకపోతే ఆ సినిమాలను ఇప్పుడు చూస్తేనే తప్ప మనం గుర్తుపట్టలేం. కాకినాడలో ఇంటర్ చదువుకుంటూ .. రీల్స్ చేసుకుంటూ వెళుతున్న ఈ అమ్మాయికి ఈ సినిమా నుంచి ఛాన్స్ వెళ్లింది. అయితే వచ్చిన అవకాశాన్ని ఈ బ్యూటీ వదులుకోలేదు. 'జాబిల్లి'గా తన పాత్రలో గొప్పగా నటించింది. ఎంతో అనుభవం ఉన్న ఆర్టిస్ట్ ల కళ్లతోనే హావభావాలను పలికించింది. చందు కాల్ చేసినప్పుడు బ్యాగులో ఫోన్ లిఫ్ట్ చేస్తూ దొరికిపోయే సీన్ లో .. తాను ఏ తప్పూ చేయలేదని తల్లిని హత్తుకునే సీన్లో .. కోర్టులో చందును చూసి ఉద్వేగానికి లోనయ్యే సన్నివేశంలో .. క్లైమాక్స్ సీన్ లోను ఆ అమ్మాయి నటనను మరచిపోలేము. ముఖ్యంగా ఓ పెళ్లికి వెళ్లినప్పుడు, మేడపైకి రమ్మని చందుకు కళ్లతో చేసే 'సైగ' ఒక్కటి సరిపోతుంది .. ఆమె మంచి ఆర్టిస్ అవుతుందని చెప్పడానికి.
సాధారణంగా మలయాళ సినిమాలలో ఇలాంటి ఒక నటనను మనం చూస్తూ ఉంటాము. హీరోయిన్ గా తొలి సినిమాలోనే అలాంటి నటనను ప్రదర్శించడం తన టాలెంటుకు నిదర్శనం. కథ .. స్క్రీన్ ప్లే .. సంగీతం పరంగా 'కోర్ట్' మెప్పించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. శివాజీ .. ప్రియదర్శి .. తరువాత ఎక్కువ మార్కులు శ్రీదేవికే దక్కుతాయి. తనే ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణ. కాకినాడ అమ్మాయి ఇంత గొప్పగా చేసిందా అని చెప్పుకుంటున్నారు. అంజలి .. స్వాతి .. ఆనంది వంటి తెలుగు హీరోయిన్స్ తరువాత, ఆ స్థాయిలో శ్రీదేవి జెండా ఎగరేస్తుందేమో చూడాలి.



# 'రాబిన్‌హుడ్' నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ విడుదల!

టాలీవుడ్ యువ నటుడు నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. 'భీష్మ' సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మార్చి 28న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది. "బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు భారత సినిమాకు స్వాగతం" అంటూ వార్నర్ ప్రత్యేక పోస్టర్‌ను పంచుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.






# నితిన్ కోసమే చేశా..

గుత్తా జ్వాల

బ్యాడ్మింటన్ లో స్టార్ క్రీడాకారిణిగా రాణించిన గుత్తా జ్వాలా హీరో నితిన్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించిన విషయం తెలిసిందే. గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలోని ఈ స్పెషల్ సాంగ్ తాను చేయడానికి కారణం హీరో నితన్ అని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు. తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుత్తా జ్వాలా ఈ విషయాన్ని వెల్లడించారు. నితిన్ కోసం, ఆయన పట్టుబట్టడం వల్లే ఆ సాంగ్ చేశానని తెలిపారు. బ్యాడ్మింటన్ లో రాణిస్తుండగా, ఆ తర్వాత కూడా తనకు సినిమా అవకాశాలు వచ్చాయని చెప్పారు. అయితే, తనకు సినిమాలపై ఆసక్తిలేదని సున్నితంగా తిరస్కరించానని వివరించారు.సినిమా ఇండస్ట్రీలో తనకు చాలామంది స్నేహితులు ఉన్నారని, వారిని చూస్తే సినిమా రంగంలో ఎలా ఉండాలో తెలుస్తుందని గుత్తా జ్వాలా వివరించారు. సినిమాల్లో రాణించాలంటే సిగ్గు పడకూడదని, అది తనవల్ల కాదని చెప్పారు. ఎప్పుడో చేసిన సాంగ్ షూటింగ్ గురించి ఇప్పుడు మాట్లాడినా ఏదోలా అనిపిస్తుందని అన్నారు. చాలా విషయాల్లో సర్దుకుపోవాల్సి వస్తుందని వివరించారు. తన మనస్తత్వానికి అది సరిపడదని తెలిపారు. బ్యాడ్మింటన్ లో పది గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత విశ్రాంతి తీసుకునే వీలుంటుందని, సినిమాల్లో అయితే 24 గంటలూ ఏదో ఒక పని ఉంటుందని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు.

# 'కన్నప్ప'ను నడిపించింది కచ్చితంగా శివలీలనే

## : మంచు విష్ణు

మంచు విష్ణు కథానాయకుడిగా 'కన్నప్ప' సినిమా రూపొందుతోంది. ఏప్రిల్ 25వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. తాజాగా 'గ్రేట్ ఆంధ్ర'కి మంచు విష్ణు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమాను గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. "ఈ సినిమా కోసం తనికెళ్ల భరణి గారు కథను ఇచ్చారు. చాలా కాలంగా ఈ ప్రాజెక్టుపై పనిచేస్తూ వచ్చాము. సీనియర్ రైటర్స్ అభిప్రాయాలను, సూచనలను తీసుకున్నాము" అని అన్నారు. "ఈ సినిమా పరిధి పెరుగుతూ వెళ్లడం వలన నా ఒక్కడి బలం సరిపోదని అనిపించింది. అందువల్లనే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్ గారి లాంటి వారిని తీసుకోవడం జరిగింది. అందరూ కూడా నాన్నగారి పట్ల గల గౌరవంతోనే ఈ సినిమాను చేశారు. ప్రభాస్ గారు శివుడిగా కనిపిస్తారనే అంతా అనుకున్నారు. కానీ ప్రభాస్ గారు చేసిన పాత్ర ఆయన ఎంచుకున్నదే" అని చెప్పారు. "ఈ సినిమాలో మోహన్ లాల్ పాత్ర చూసి అంతా షాక్ అవుతారు. అంతగా ఆ ఎపిసోడ్ హైలైట్ గా నిలుస్తుంది. నేను పాన్ ఇండియా సినిమా చేయాలి... భారీ వసూళ్లు రాబట్టాలి అనే ఆలోచనతో ఈ సినిమా చేయలేదు. 'కన్నప్ప' కథ పట్ల ప్రేమతో చేశాను. ఈ సినిమా కోసం ఇంతమంది అతిరథమహారథులు పని చేయడం చూస్తే, ఇది కచ్చితంగా శివలీలనే అనిపించింది. ఆయన అనుగ్రహంతోనే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాము" అని అన్నారు.



# అను హాస్పిటల్ నిర్వాకం..

# తల్లికి గర్భశోకం




## పసికందు బ్రతికుండగానే మృతి చెందినట్లు తల్లిదండ్రులతో సంతకాలు తీసుకున్న వైనం

- అప్పుడే పుట్టిన పసికందు.. ఆపైన ఎన్నో నాటకీయ పరిణామాలు
- జన్యు లోపంతో పుట్టిందని, ఎన్నో రోజులు బతకదని తల్లిదండ్రులకు డాక్టర్ల హిత బోధ
- అను హాస్పిటల్లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- వైద్య వృత్తికే కళంకం తెచ్చే విధంగా అను హాస్పిటల్ నిర్వాకం
- గతంలో ఇలాంటి ఘటనలు జరిగినా.. ఇదేమి పట్టని అధికారులు
- అంతే కాదండోయ్.. అనధికార అభర్షన్ లు ఇక్కడ అధికారికంగానే జరుగును
- అయితే బలమైన సామాజిక వర్గానికి చెందడమే ఆయన బలం .. అందులోనూ ప్రభుత్వ వైద్యుడు
- హాస్పిటల్ కి రప్పించేందుకు కింది సాయి సిబ్బందితోను ఒత్తిళ్లు

**నంద్యాల ప్రతినిధి, మార్చి 14, (రిపబ్లిక్ న్యూస్):-** తల్లిదండ్రులు జన్మనిస్తే. వైద్యులు పునర్జన్మనిస్తారని.. అందుకే వైద్యులను భగవంతుడితో పోలుస్తూ వైద్యో ..నారాయణో.. హరి అంటారు. ప్రాణాలను నిలబెట్టేందుకు వైద్యులు వారికి శక్తి సామర్థ్యాలను మించి ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా నిరవకుండా ధైర్యంగా వైద్య సేవలు అందించే వారనీ ప్రజలకు విపరీతమైన నమ్మకం.కానీ ప్రస్తుత ఆధునిక కాలంలో నంద్యాలలోని కొందరు డాక్టర్లు వైద్య వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.వైద్య వృత్తిని కాసులు కురిపించే వ్యాపార సముదాయంగా భావించి అక్రమార్జనే ధ్యేయంగా వైద్య వృత్తిని కొనసాగిస్తున్నట్లు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటన నంద్యాల జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే నంద్యాలలోని అను హాస్పిటల్లో నంద్యాల జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ ఇటీవల ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అక్కడ పురుడు పోసిన వైద్యులు ఆ పసిగందు జన్యు లోపంతో పుట్టిందని ఆ పాప ఎక్కువ కాలం బ్రతకదని తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేశారు. అక్కడితో ఆగకుండా తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాల్సినా వైద్యులే.. మీ చిన్నారి జన్యు లోపంతో పుట్టిందని.. ఎక్కువ రోజులు బ్రతకదని.. మీరు ఎన్నో రోజులు బ్రతికించుకున్న చివరకు ఆ పసిగందు మృతి చెందక తప్పదని హితబోధ చేయడం మొదలెట్టారు. దీంతో ఆ తల్లిదండ్రులకు ఇక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాలేదు. ఈ క్రమంలో చిన్నారి తల్లిదండ్రులు అసలు మా పాపకు ఏమైంది మాకు ఎందుకు ఇలా చెబుతున్నారు అని ప్రశ్నించడంతో హాస్పిటల్ సిబ్బంది మీ పాప జన్యు లోపంతో పుట్టింది. మీరు ఆపాప మరణించినట్లు ఒక సంతకం పెట్టి వెళ్ళండి. మేము ఆ పాప దగ్గర ఉండి వైద్యం చేయిస్తామని చెప్పినట్లు సమాచారం. దీంతో ఆ తల్లిదండ్రులు ససేమీరా అనడంతో పెద్ద డాక్టర్ మాట్లాడతాడని పిలిపించి వారిని నయానా.. భయానా ఒప్పించి ఆ పసికందు బ్రతికి ఉండగానే మరణ ధ్రువీకరణ పత్రంపై సంతకాలు తీసుకున్నట్లు తెలుస్తోంది..ఆ పసిగందుకు నంద్యాలలోని ఓ ప్రైవేటు చిన్నపిల్లల హాస్పిటల్ లో ఐసీయూ విభాగంలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం బయటకు పొక్కడంతో ఈ విషయము ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు హాస్పిటల్ యాజమాన్యం అక్కడితో ఆగకుండా అను హాస్పిటల్ యజమాని అయినటువంటి డాక్టర్ ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం.. అందులోనూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిగా ఉండటం .. ఆయనకు కలిసిచ్చే అంశంగా ఉంది. ఇందులోనూ ఆయన జిల్లా వైద్య ఆరోగ్య విభాగంలో జిల్లా అధికారిగా భావించి ఆ చిన్నారి మృతి చెందినట్లు ఆ గ్రామానికి సంబంధించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వాట్సప్ ద్వారా రికార్డులు పంపించినట్లు సమాచారం. ఇది ఒక హాస్పటల్లో ఎవరైనా గర్భిణీ స్త్రీ చేరితే ఆమె తాలూకు వివరాలను ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంటుంది అందులో భాగంగానే ఆ పసిగందు జనన మరణ ధ్రువీకరణను సంబంధిత ఆరోగ్య కేంద్రానికి పంపించినట్లు సమాచారం. ఇది ఇక్కడ చిలికి చిలికి గాలివాన కావడంతో తాను పంపించిన రికార్డ్స్ అన్ని తొలగించి వారి కుటుంబ సభ్యులను మళ్లీ హాస్పిటల్ కి పిలిపించి ఆ చిన్నారిని తీసుకు వెళ్ళమన్నట్లు ప్రస్తుతం ఆ చిన్నారి కర్నూ కర్నూల్లో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది. అయితే జిల్లా అధికారి అని చెప్పుకునే సదరు డాక్టరు తనకు తాను వైద్య ఆరోగ్యశాఖలో ఒక విభాగానికి అధిపతిగా నియమించుకొని జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీకి వెళుతుంటారని జిల్లావ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అయితే ఈ హోదాను తనకు అనుకూలంగా మార్చుకొని తాను తనిఖీ కోసం వెళ్లిన ప్రతిచోట తనకి ఇష్టమైన నాటుకోడి జొన్న రొట్టె చేయించాలని అక్కడి సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి చేయించుకొని తింటున్నట్లు అప్పటి ప్రముఖ వార్తాపత్రికలు కథనాలు ప్రచురించాయి. ఆ తర్వాత నాటుకోడి మానేసినట్లు ఆయన పలువురు దగ్గర చెప్పినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఆయనను వైద్య ఆరోగ్య శాఖలో ఫలానా విభాగానికి జిల్లా అధికారిగా నియమిస్తున్నట్లు ఏ ఒక్క ఉన్నతాధికారి నుంచి కూడా అధికారిక ఉత్తర్వులు వెలువడినట్లు ఆర్డర్ కాపీ లు లేవని ఆరోపణలు ఉన్నాయి. కాగా ఆయన హాస్పిటల్లో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయని అయినప్పటికీ ఉన్నతాధికారులు కనీసం విచారించిన దాఖలాలు కూడా లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు.గత మూడు నెలల క్రింద గడివేముల మండలంలోని ఒక గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీకి ఇలాంటి ఘటనే ఎదురైనట్లు సమాచారం.

### అనధికార అబార్షన్లకు పెద్దపీట..

అను హాస్పిటల్ అనధికార అబార్షన్లకు నిలయంగా ఉందని జిల్లా వ్యాప్తంగా పేరుంది. దీంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అబార్షన్ల కోసం ఈ హాస్పిటల్ కి వస్తారని ఆరోపణలు లేకపోలేదు. అబార్షన్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కఠిన చట్టాలను అమలు చేస్తున్నాయి.ఎంతో మంది స్కానింగ్ చేయించుకొని ఆడ,మగ అని తెలుసుకుని అబార్షన్లు చేయించుకుంటూ భ్రూన హత్యలకు పాల్పడుతున్నారని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయి. ఈ క్రమంలో స్కానింగ్ సెంటర్ లు గర్భంలో పిల్లల స్థితి తెలుసుకున్నందుకు మాత్రమే వాటిని వినియోగించాలని ఆడ, మగ అనే విషయం బయటకి చెప్పకూడదని నిబంధనలు తీసుకువచ్చారు. అయినా ఇవేమీ పట్టని సదరు హాస్పిటల్ యాజమాన్యం అనధికార అబార్షన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే జిల్లా ఉన్నతాధికారిగా చలామణి అవుతున్న ఈ హాస్పిటల్ యజమాని మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ స్థాయిలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని గర్భిణీలు, బాలింతలు హాస్పిటల్ కి పంపించే విధంగా ఒత్తిడి తెస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖలోని పలువురు చర్చించుకుంటున్నారు.

### బలమైన సామాజిక వర్గానికి చెందినవారు కావడమే ఆయనకు బలం

ఆయన హాస్పిటల్లో ఇంతలా అక్రమాలు జరుగుతున్న జిల్లా ఉన్నతాధికారులు అటువైపు కన్నీటి కూడా చూడరు. ఎందుకంటే ఆయన జిల్లాలోని బలమైన సామాజిక వర్గానికి చెందిన వైద్యుడు కావడం.. అందులోనూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఒక విభాగానికి అధిపతిగా చెప్పుకోవడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హాస్పిటల్ లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు.



# 11 గంటలు దాటిన సచివాలయానికి తెల్లారలేదు

### అధికారులకు కుడా స్పందించని సచివాలయ సిబ్బంది



**నంద్యాల నూనెపల్లె, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల రైతునగరం జాతీయ రహాదారి ఫోర్ లైన్ సమీపంలోని డిఎల్‌డిఓ కార్యాలయం వద్ద ఉన్న 22వ వార్డు సచివాలయానికి శనివారం ఉదయం 11 గంటలు సమయం దాటిన తెల్లరలేదు. సచివాలయంలో ఇంకా తెరువలేదని అక్కడికి వచ్చిన దరఖాస్తు దారులు పడిగపులుగాసీ వెనుతిరిగి వెళ్లిపోత్తున్నారు. ఉన్నతాధికారులు ఫోన్లు చేసిన సచివాలయ సిబ్బంది స్పందించక పోవడం విశేషం. 11 గంటలు అయిన ఇంకా సచివాలయం తెరువలేదని ప్రజలు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోజూ కూలీ పనులు మానుకొని మరి మండుతున్న ఎండల్లో సచివాలయానికి వచ్చిన కూడా తాళం వేసి ఉండడంతో ప్రజలు నిరాశ చెందారు. సచివాలయాలలో ప్రజల అవసర కాలానికి ఎవరు అందుబాటులో ఉండడం లేదని అనుకుంటున్నారు. ఎవరైనా స్థానికులు గమనించి ఎవరికైనా ఫిర్యాదులు చేస్తే ఫీల్డ్ వర్క్ లో ఉన్నామని సచివాలయ సిబ్బంది కుంటి సాకులు చెబుతున్నారని ప్రజలు అంటున్నారు. చిన్న చిన్న కార్యాలయాలానే అధికారులు, సిబ్బంది ఇంత అలసత్వంగా ఉన్నారు. మరి పెద్ద పెద్ద కార్యాలయాల్లో సాధారణ ప్రజలను వారి అవసరాలను పట్టించుకుంటారా అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

# ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్
- ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల ప్రతినిధి, మార్చి 15 రిపబ్లిక్ న్యూస్ ::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్నచెరువు కట్ట వద్ద స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఇంచార్జి స్పెషల్ అధికారి జె నివాస్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ప్రభుత్వ కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సిఎస్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెత్తాచెదారం తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొలగించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే చిన్నచెరువు కట్టపై ఉన్న చెత్తాచెదారాలను తొలగించడం తోపాటు వాకింగ్ ట్రాక్ ను మెరుగులు దిద్ది అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు.మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ఎప్పుడైతే అన్ని ప్రదేశాలలో పరిశుభ్రతకు స్థానం కల్పిస్తారో తద్వారా వార్డు, పట్టణం, జిల్లా, రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నట్లయితే పరిశుద్ధమైన ఆలోచనలు కూడా పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతినెల ఒక కార్యక్రమం చొప్పున ఈ నెలలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేసి ప్రజలందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అంతకుముందు చెరువుగట్టుపై మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎస్ పాల్గొని మొక్కలను నాటి నీళ్ళు పోశారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3 వ శనివారం నాడు నెలకొక థీమ్ చొప్పున పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నెల"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆర్డీఓ విశ్వనాథ్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com